విజయదశమి శుభాకాంక్షలు

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, Kazipet Branch ... the following notice to general public ... to ALLAM SAVITRI, W/o. A. Rajesh Varma, R/o. H.No. 20-15-34, Perukawada, Warangal by keeping the below mentioned property as security by way of registered mortgage. As such if any one have any claims, charges, mortgage, sale agreement, court attachments, court disputes etc, shall be informed to the address mentioned below within 5 days from the date of the notice otherwise later objections will not bind my client in the regard.

SCHEDULE OF THE PROPERTY

[illegible]

Sd/- NALLELLA SURENDER, ADVOCATE, HANUMAKONDA
H.No. 1-8-459, Haritha Residency, Balasamudram, Hanamkonda, Warangal, Cell: 9949365117

ప్రకృతి పండుగ బతుకమ్మ

ప్రకృతి పండుగ (సద్దుల బతుకమ్మ) వేడుకలను మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సాయంత్రం గ్రామ పురవీధుల గుండా డప్పు చప్పుళ్ల నడుమ గ్రామ శివారులోని ఊర చెరువు వద్దకు చేరుకొని ఆడిపాడారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు సద్దుల బతుకమ్మ వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఎస్సైల ఆధ్వర్యంలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

– సాక్షి నెట్‌వర్క్


ఐనవోలు: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ఆత్మకూరు: బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు


ఐనవోలులో..


ఎల్కతుర్తిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


వేలేరు: పీచరలో మహిళలతో సర్పంచ్ రవీందర్


నడికూడ: బతుకమ్మలతో బయలుదేరిన మహిళలు


బతుకమ్మతో యువతి, చిన్నారులు


భీమదేవరపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


దామెరలో సద్దుల బతుకమ్మ వేడుకలు


పరకాల: బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి, మహిళలు


శాయంపేటలో..


కమలాపూర్: మహిళలతో శ్రీనివాస్ యాదవ్

మహాగౌరీగా అమ్మవారు


ఆత్మకూరు: మహాగౌరీగా అలంకరించి పూజలు చేస్తున్న భక్తులు

ఆత్మకూరు : మండల కేంద్రంలో ఆదివారం దుర్గాదేవిని మహా గౌరీగా అలంకరించారు. భజన మండలి అధ్యక్షుడు పరికిరాల వాసు, తనుగుల సందీప్, బూర సాయిమాధవ్, సాయికృష్ణ, పైండ్ల సంతోష్, రాసమల్ల మింటు, వైనాల ఆదిత్య, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలులో..


ఐనవోలు: మహాదుర్గా గౌరీగా భ్రమరాంబిక

ఐనవోలు : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని మల్లికార్జునస్వామి ఆలయంలో భ్రమరాంబిక అమ్మవారు మహాదుర్గ గౌరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సంక్షిప్తంగా..

ఎస్సారెస్పీ కాల్వలో పడి యువకుడి మృతి


నరేందర్ (ఫైల్)

శాయంపేట : మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన వడాల నరేందర్ (22) ఎస్సారెస్పీ కాల్వలో స్నానానికి వెళ్లి మృతిచెందాడు. నరేందర్ తాతకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో హుజురాబాద్‌లోని చిన్న పాపయ్యపల్లె గ్రామానికి వెళ్లాడు. అక్కడే స్నేహితులతో కలిసి దుర్గాభవాని మాల ధరించాడు. రోజు మాదిరిగానే తన తోటి మిత్రులతో కలిసి ఎస్సారెస్పీ కాల్వ వద్దకు స్నానానికి వెళ్లాడు. స్నానం చేసి తిరిగి మెట్లు ఎక్కుతున్న క్రమంలో కాలు జారి పడిపోయాడు. అతనికి ఈత రాకపోవడంతో కేకలు వేశాడు. తోటి మిత్రులు గమనించి రక్షించే ప్రయత్నం చేసిన నీటి ఉధృతి ఎక్కువగా ఉండడంతో అతను మృతిచెందాడు.

పొక్లెయినర్ దగ్ధం

ఎల్కతుర్తి : ప్రమాదవశాత్తు ఇంజన్‌లో చెలరేగిన అగ్ని ప్రమాదంలో పొక్లెయినర్ దగ్ధమైన సంఘటన మండలంలోని కోతులనడుమ గ్రామంలో ఆదివారం జరిగింది. వివరాలు.. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కాంట్రాక్టర్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు పొక్లెయినర్ ఇంజన్ నుంచి మంటలు చెలరేగాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

పోలీసుల కవాతు

పరకాల : అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు పరకాలలో ఆదివారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఏసీపీ కిషోర్‌కుమార్, సీఐ వెంకటరత్నం, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.